రిలయన్స్ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - అమలాపురం : రిలయన్స్ పరిశ్రమ వారి తమ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా విద్యా, వైద్య రంగాలలో అనేక కార్యక్రమాలు నిర్వహణతో పాటుగా క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులలో పోటీ తత్వాన్ని అలవర్చి బహుమతులు అందజేయడం అభినందనీయమని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో గురువారం రిలయన్స్ ధీరుబాయి అంబానీ క్విజ్-2023 పోటీలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు నవంబర్ 30లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. రానున్న డిసెంబర్ 7వ తేదీన స్థానిక సత్యనారాయణ గార్డెన్స్‌లో క్విజ్ పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు 0884- 6677555, 6302223156 నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ హెచ్‌ఆర్ పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్లకు ఎల్లవేళలా ఎమ్మెల్యే అండ

విశాలాంధ్ర - జగ్గంపేట : క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఎల్లవేళలా అండగా ఉంటున్నారని జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా అన్నారు. క్రిస్టియన్ లీడర్స్, పాస్టర్స్ మీట్ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. జాన్ వెస్లీ ఆధ్వర్యంలో పాస్టర్ అసోసియేషన్ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మండల పరిషత్ కో ఆప్షన్ పదవులు, పార్టీ పరంగా పదవులు అందజేసి ఎమ్మెల్యే ఆయన అభిమానాన్ని చాటుకున్నారన్నారు. ఆయన ఆదేశాల మేరకు క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు బరియల్ గ్రౌండ్ పంచాయతీ పరంగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ నాయకులు, పాస్టర్లు పాల్గొన్నారు.

క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

విశాలాంధ్ర - గండేపల్లి/జగ్గంపేట : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడటంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తాయని గండేపల్లి ఎంపిపి చలగళ్ళ దొరబాబు అన్నారు. సీఎం కప్ జగ్గంపేట నియోజకవర్గ స్థాయి క్రీడా సెలక్షన్స్ గండేపల్లిలో నిర్వహించారు. ఈ సెలక్షన్సను ఆయన టి వరకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడటంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తాయని గండేపల్లి ఎంపిపి చలగళ్ళ దొరబాబు అన్నారు. సీఎం కప్ జగ్గంపేట నియోజకవర్గ స్థాయి క్రీడాకారుల ఎంపిక గండేపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మద్దిపట్ల రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

విశాలాంధ్ర - అయినవిల్లి : సర్పంచ్‌ల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని వీరవల్లిపాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు డిమాండ్ చేశారు. విజయవాడ బాలోత్సవ్ భవన్‌లో జరిగిన రాష్ట్ర సర్పంచ్‌ల సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొని గ్రామాల అభివృద్ధి, పంచాయతీ నిధుల మళ్లింపు సమస్య పై మాట్లాడారు. ఆ సమావేశంలో ప్రస్తావించిన అంశాల గురించి ఆయన విశాలాంధ్ర విలేకరికి వివరించారు. గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న పంచాయతీ వ్యవస్థను సచివాలయ వ్యవస్థ ద్వారా రూపు మాపేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. పంచాయతీల నిధులను మళ్లించి స్థానిక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తెలిపారు. పంచాయతీల నుండి మళ్ళించిన వేలకోట్లు నిధులను వెంటనే తిరిగి పంచాయతీలకు జమ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ సర్పంచ్‌ల సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆదర్శంగా జీవించిన వారే చరితార్థులు

విశాలాంధ్ర - అనపర్తి : ప్రతి వ్యక్తి జీవిత లక్ష్యం కేవలం జీవించడం మాత్రమే కాదని ఆదర్శంగా జీవించిన వారే చరితార్థులవుతారని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు అన్నారు. గురువారం కాకినాడ చాగంటి గోశాల ఆవరణలో అనపర్తి శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో వివేక పథం-2024 పేరిట ముద్రించిన స్వామి వివేకానంద జీవితం-ఫోల్డర్స్ చాగంటి కోటేశ్వరరావు ఆవిష్కరించినట్లు రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం. దుర్గాప్రసాద్ తెలిపారు. తొలి ప్రతి సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డికి అందజేశారని అనంతరం చాగంటి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశంలో జన్మించి ఈ కర్మభూమి ఔన్నత్యాన్ని ప్రపంచానికి సగౌరవంగా చాటి చెప్పిన మహనీయుడని ఆయనను యువత ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని ప్రతి ఏటా అనపర్తి పరిధిలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఈ ఫోల్డర్ అందించి, పోటీ పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి, పురస్కారాలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవ సమితి కార్యదర్శి కంటిపూడి గోపాలకృష్ణ (వేట్లపాలెం), సమితి ఉపాధ్యక్షులు తేతలి సుందర రామారెడ్డి, సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), సత్తి వెంకటరెడ్డి (బుల్లి తమ్ము), కార్యదర్శులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి (289), కొవ్వూరి సత్తిరెడ్డి, మల్లిడి సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి పోటీలకు 20మంది ఎంపిక



విశాలాంధ్ర-గోకవం: గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు మండల స్థాయి (ఎస్జీఎఫ్) ఆటల పోటీలలో అండర్ 14,అండర్ 17, విభాగంలో బాలబాలికలు త్రోబాల్,కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగంలో మండల స్థాయి లో ప్రతిభ కనపర్చి నియోజకవర్గ స్థాయి 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ కాంతం, పాఠశాల చైర్మన్ పి.చిన్ని అన్నారు. ఈ సందర్భంగా చిన్ని మాట్లాడుతూ ఆటల పోటీలలో విశేష ప్రతిభను కనపర్చిన విద్యార్థులను అభినందించి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రాణించి పాఠశాల కు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్వీవీ జగదీష్ కృషిని అభినందించారు. పాఠశాల కు చెందిన ఫిజిక్స్ ఉపాధ్యాయులు జీ శశిబాల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రయాణ ఖర్చులు, డ్రెస్‌ల నిమిత్తం మూడు వేల రూపాయలు తమ సొంత ధనాన్ని అందజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని శివకోటి గ్రామ పంచాయతీ పరిధిలోని గుమ్మలగురవు చర్చి వద్ద నుండి గ్రామ పంచాయతీ ఆర్థిక సంఘం నిధులతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం గ్రామ సర్పంచ్ నక్కా రామారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామంలో రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటయ్య, ఎంపీటీసిలు ఉండ్రు సూర్యారావు, బొడ్డు కృష్ణారావు, వైసిపి నాయకులు పితాని నాగరాజు స్వామి, పంచాయతీ సిబ్బంది సిహెచ్ యువరాజు తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి

సామాజిక మాధ్యమాల్లో ఎయిడ్స్ నియంత్రణ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వండి

5 కే రన్‌లో కలెక్టర్ మాధవీలత పిలుపు

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : ఎయిడ్స్ వ్యాధికి గురికాకుండా ఎటువంటి జీవనశైలి అలవర్చుకోవాలి, ఎటువంటి జాగ్రత్తలు పాటించాలనే వాటిపై యువతకు అవగాహన కలుగ జేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం వైజంక్షన్ నుండి ఇస్కాన్ టెంపుల్ వరకు నిర్వహించిన మారథాన్ 5 కే రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ముఖ్యంగా 17 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉన్న యువత ఎయిడ్స్ బారిన పడుతున్నట్లు గుర్తించినట్టు తెలిపారు. యువత ఎక్కువగా వివిధ సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని అన్నారు. ఒక మంచిని, మేలు చేకూర్చే పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, యువతలో ఎయిడ్స్ కంట్రోల్ పై అవగాహన కల్పించేందుకు సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని యువతకు కలెక్టర్ పిలుపు నిచ్చారు. వర్షం పడుతున్నా 5 కే రన్ లో పెద్ద ఎత్తున యువత పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. సేఫ్ సెక్స్ - సేఫ్ లైఫ్ నినాదం తో ఎయిడ్స్ కంట్రోల్ చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని మాధవీలత విజ్ఞప్తి చేశారు..

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయండి

కలెక్టర్ హిమాన్స్ శుక్లా

విశాలాంధ్ర - అమలాపురం : పోషకాహార లోపాలు, రక్తహీనతతో ఉన్న వారిని గుర్తించి స్థిరమైన భవిష్యత్తును ప్రసాదించేందుకు సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన ద్వారా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి 26 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల సాధన, పాఠశాల విద్య, జగనన్న కాలనీలో గృహాలకు ఎలక్ట్రిసిటీ, వాటర్ కనెక్షన్లు ఏర్పాటు, గ్రామ వార్డు సచివాలయ స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ-స్త్రీ శిశు సంక్షేమ శాఖ కన్వర్జెన్సీతో పోషకాహార లోపాలు రక్తహీనతతో ఉన్న బాలింతలు గర్భిణీలు, చిన్నారులను గుర్తించి స్క్రీనింగ్ నిర్వహిస్తూ ఆరోగ్య స్థితిగతులపై అధ్యయనం చేసి జగనన్న గోరుముద్ద, సంపూర్ణ పోషణ, తదితర పోషకాహార లోపాలు సరిదిద్దే కార్యక్రమాల ద్వారా ఆయా లోపాలను సరిదిద్దడంతోపాటు ఆరోగ్యపరంగా అందించాల్సిన చికిత్సలను ఇమ్యునైజేషన్ ప్రక్రియలను సకాలంలో నిర్వహించి సుస్థిరాభి వృద్ధి లక్ష్యాల సాధన దిశగా కృషిచేస్తూ వీరు సమాజంలో. ఆశాలు ఏఎన్ఎంలు అంగన్వాడీలు వాలంటీర్లు గృహ సందర్శనలో ప్రజలు హైజినిక్ వాతావరణంలో ఆరోగ్యవంతంగా జీవించే విధానాలపై అవగాహన పెంపొందించాలన్నారు. ముఖ్యంగా బాల్యవివాహాల మూలంగా ఉత్పన్న మయ్యే అనారోగ్య సమస్యలు పై సమాజంలో చైతన్యాన్ని తీసుకురా వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాల విద్యా కార్యక్రమాలపై మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ పాఠశాలలో ఉండాలని గ్రాస్ ఎన్రోల్మెంట్ నిష్పత్తి నూటికి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. నుపూర్ అజయ్, సిపిఓ వెంకటేశ్వర్లు, గ్రామ వార్డు సచివాలయం నోడల్ అధికారి కె. భీమేశ్వరరావు, గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి సిహెచ్ బాబు రావు, డ్వామా పిడి ఎస్ మధుసూదన్, డిపిఓ. వి కృష్ణకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి ఏ బోసు బాబు, డిఎం అండ్ హెచ్ఓ ఎం. దుర్గారావు దొర, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, డీఈవో ఎం. కమల కుమారి, డిఆర్డిఏ పిడి వి.శివశంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జీటీ ఆదేశాలకు అనుగుణంగా సంస్కరణలు

విశాలాంధ్ర - కాకినాడ : నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జీటీ) ఆదేశాలకు అనుగుణంగా పలు సంస్కర ణలు అమలు చేస్తున్నామని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనర సింహారావు చెప్పారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ(లీగల్ సర్వీసెస్ అథారిటీ) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. తడి-పొడి చెత్త సేకరణ, చెత్తను ప్రోసెసింగ్ చేయడం, ఘనవ్యర్థ పదార్థాలు నిర్వహణ సహా ఆయా అంశాలపై అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ప్రతినిధి డాక్టర్ వసంత మాట్లాడుతూ సంస్థ పర్యవేక్షణలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రజల్లో ఎన్‌జీటీపై అవగాహన కల్పించేందుకు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఈఈ మాధవి, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం ఆదిలక్ష్మి పురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గుడిని దర్శించుకొని గడప గడపకు కార్యక్రమంలో జగనన్న ద్వారా లబ్ధి పొందిన కుటుంబ సభ్యులకు పథకాలను వివరిం చారు. వచ్చే ఎన్నికల్లో మనమందరం జగనన్నను మళ్లీ ముఖ్య మంత్రిగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీడీవో కే విజయ్ ప్రసాద్, గౌరీ కుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వైఎస్ఆర్ నాయకులు మోటూరి సత్యం, కాపు పేయ్యల రమణ, విజయ్ కుమార్, చిక్కం బాలయ్య, వైఎస్ సర్పంచ్ మోకా శ్రీను, పండు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలంటూ నిరసన

విశాలాంధ్ర - రావులపాలెం : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రావులపాలెం మండలం గోపాలపురం జాతీయ రహదారిపై కొత్తపేట నియోజకవర్గ ఎంఎస్‌పి ఇన్‌చార్జి గంధం యాకోబు మాదిగ అధ్యక్షతన గురువారం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రావులపాలెం పోలీసులు పలువురు మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎంఆర్‌పిఎస్ నాయకులను గృహనిర్బంధం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్ఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి వల్లూరి సత్తిబాబు మాదిగను జాతీయ రహదారిపై నిర్బంధించి రావులపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రావులపాలెం మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు కాపా నాగరాజు మాదిగను, రావులపాలెం మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు తొత్తరమూడి శ్రీనివాస్ మాదిగను వారి వారి ఇళ్లవద్ద అరెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండల ఎమ్ఆర్‌పిఎస్ అధ్యక్షుడు రాచర్ల అరుణ్ కుమార్ మాదిగ, ఆత్రేయపురం మండల ఎంఎస్‌పి అధ్యక్షుడు ముప్పిడి పండు, ఆత్రేయపురం మండల ఎమ్ఎస్‌పి కార్యదర్శి పోసిపోయిన రాజు, యార్లగడ్డ మమ్ము తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

డెంగీతో యువకుడి మృతి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : డెంగీ అనుమానిత లక్షణాలతో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందాడు. స్థానికులు, బంధువులు తెలిపిన సమాచారం ప్రకారం వాకతిప్పకి చెందిన బత్తిన సూర్యవెంకట రమణ(35) గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడు తున్నాడు. కుటుంబసభ్యులు అతన్ని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకువెళ్ళారు. అక్కడ రక్త పరీక్షలు నిర్వహించి రక్తకణాలు తక్కువగా ఉన్నాయని, కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ సరైన చికిత్స అందడం లేదని అచ్చంపేట వద్ద ఉన్న మేడికవర్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రమణ మృతి చెందటంతో కుటుంబసభ్యుల రోదనలు చూపరులకు కంట తడి పెట్టించాయి.

ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్నికలు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక ఇతర శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో కె. శ్రీధర్ రెడ్డి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, అగ్నిమాపక శాఖ అధికారి ఎన్. సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణం తహసీల్దార్ సీతాపతిరావు, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్. వెంకటేశ్వరరావు (వైసీపీ), ఎస్. అప్పారావు (బీఎస్పీ) తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల లెప్రసీ కాలనీలో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవడం వలన దోమలు క్రిమి కీటకాలు వృద్ధి చెందకుండా ఉంటాయన్నారు. వాయిస్ గవర్నర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతినెల లెప్రసీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఇక్కడ ఉండే రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చేస్తున్న ఈ సేవా కార్యక్రమం ప్రశంసనీయమని ఆ క్లబ్ సభ్యులందరికీ అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ భవ్య ప్రమోధిని సుశీల రోగులను పరీక్షించి వారికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ సతీష్, అలై దెంగేటి సత్యనారాయణ, అలై వనుం ఉపేంద్రనాథ్, అలై సిహెచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సఫాయిమిత్ర కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

విశాలాంధ్ర - కరప : సఫాయిమిత్ర కార్మికులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని మండల పంచాయతీ విస్తరణ అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. కరప మండలం నడకుదురు గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ దేగల లలిత కుమారి ఆధ్వర్యంలో పారిశుధ్య శ్రామికుల సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయుట జరిగిందని శ్రీనివాసరావు తెలిపారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ దేగల లలిత కుమారి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందం, బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి పారిశుధ్య కార్మికులకు రోడ్డు సేఫ్టీ జాకెట్, చేతి తొడుగులు, మాస్కు, ఆయిల్, సబ్బులను కార్మికులకు అందజేశారు.

పాస్‌పోర్ట్ పోయినది

నా పేరు **దాయం వండు, తండ్రి సుదర్శనరావు,** గౌరీపట్నం గ్రామం, దేవరపల్లి మండలం, తూర్పుగోదావరి జిల్లా-534313కు చెందినవాడను. నేను కొన్నిరోజుల క్రితం ఇల్లు మారుట జరిగింది. ఆ సమయంలో నా యొక్క పాస్‌పోర్టు నెం. **M3998199** పోయినది. కావున ఎవరికైనా దొరికిన యెడల నా నెంబరుకు ఫోన్ చేయగలరు. **సెల్ నెం. 9533499111.**

Document Missing

I **Kalisetti Siva Sankar, S/o. Rama Murthy,** Door No. 7-68A, Kukunuru, Library Street of Thallapudi Mandal, E.G.Dt - 534341. I have lost my original Semister-2, Grade sheet of B.C.A. done by Suresh Gyan Vihar University Jaipur. **Doc Roll No.SGVU 45D1211908347.** While Travelling Kukunuru to Thallapudi for Xerox Purpose on 3-9-2023. If any Found/ seen please **Contact No: 7416884131.**

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

జిల్లా యువజనోత్సవాల్లో ఆదిత్య ఫార్మసీ విద్యార్థుల హవా

విశాలాంధ్ర - గండేపల్లి/జగ్గంపేట : జిల్లా యువజనోత్సవాలలో గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు హవా సాధించారు. ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో సెట్రాజ్ యూత్ సర్వీస్ కాకినాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవ ఫోటోగ్రఫీ విభాగంలో కె ప్రవీణ్, ఎండి అబ్దుల్ రహీమ్, ఫైనల్ బీఫార్మసీ విద్యారులు, నిర్మల్ రాయ్ ఫార్మా డీ విద్యార్థి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సతీష్ కుమార్ తెలిపారు. విద్యార్థులు ప్రశంసాపత్రం, ట్రోఫీ గెలుపొందారన్నారు. ప్రిన్సిపాల్, కల్చరల్ కో ఆర్డినేటర్లు జి. శ్రీదేవి, స్వరూప ఉపాధ్యాయ సిబ్బంది విజేతలను అభినందించారు.

వినాయకుని విగ్రహం దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని సోంపల్లి గ్రామంలో జాతీయ రహదారి 216 ఆనుకుని సోంపల్లి పల్లిపాలెం మెయిన్ రోడ్డు ప్రక్కన గణపతి నవరాత్రులు సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద సోమవారం అర్ధరాత్రి జరిగిన విగ్రహం చోరీ, ధ్వంసం చేసిన కేసును రాజోలు పోలీసులు చాకచక్యంగా చేదించి ముద్దాయిని అరెస్టు చేసారు. ఈ సందర్భంగా గురువారం రాజోలు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొత్తపేట డిఎస్పీ రమణ మాట్లాడుతూ ముద్దాయి మద్యం మత్తులో ఎవరు లేని సమయంలో విగ్రహం వద్ద ఉన్న రాగి కలశాన్ని, పంచలోహ విగ్రహాన్ని తన ఖర్చులకు మద్యానికి అమ్ముకుని డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో దొంగిలించాడు. అదే క్రమంలో తాగిన మైకంలో వినాయకుడి విగ్రహం పైన పడగా విగ్రహం ఎడమ చేయి మణికట్టు వద్ద ధ్వంసం అయినట్లు డిఎస్పీ రమణ తెలిపారు. ముద్దాయిని పట్టుకున్న రాజోలు సిఐ గోవిందరాజు, ఎస్ఐ పృథ్వీ, సిబ్బందిని కొత్తపేట డిఎస్పి రమణ అభినందించారు.

సుబ్బారావుకు ఈవోపీఆర్డీగా పదోన్నతి

విశాలాంధ్ర - ఆలమూరు : ఆలమూరు మండలం మోదుకూరు, గుమ్మిలేరు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న డి. సుబ్బారావుకు ఈవోపీఆర్డీగా పదోన్నతి లభించింది. పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంలో డి. సుబ్బారావు సీనియర్ లిస్టులో ఉన్నారు. దీంతో ఆయనకు ఈఓపిఆర్‌డిగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈవోపీఆర్డీగా పదోన్నతికి సంబంధించిన పత్రాలను అమలాపురం కలెక్టరేట్లో అందజేశారు. ఒకటి రెండు రోజుల్లో కార్యదర్శి సుబ్బారావు ఈవోపీఆర్డీగా పోస్టింగ్ ఇవ్వనున్నారు. సుబ్బారావును పలువురు నాయకులు, అధికారులు అభినందిం చారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - సీతానగరం: ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మండలంలో సీతానగరం గ్రామంలోని పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్ ఎమ్ ఎం. వీరభద్రరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి స్వామి నాయక్ హాజరై నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంను రాజమహేంద్రవరంకు చెందిన గౌతమి నేత్రాలయం సౌజన్యంతో సుమారు 360 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్ళ జోళ్లు పంపిణీ చేశారు. కంటి చూపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్ష వర్షిణి, ఎ. సతీష్, ఎం. సురేష్, గణిత ఉపాధ్యాయులు సతీష్ బాబు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ పాలనలో అక్రమ కేసులు, అరెస్టులు

విశాలాంధ్ర - నిడదవోలు : అభివృద్ధి పై ప్రశ్నిస్తే సైకో జగన్ పాలనలో అక్రమ కేసులు,అక్రమ అరెస్టులేనని నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా స్థానిక నందిని స్టీల్స్ ఆడిటోరియంలో బూరుగుపల్లి శేషారావు నిరాహారదీక్ష శిబిరం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ సాక్ష్యాలు లేకుండానే సైకో జగన్ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిందన్నారు. ఈ శిబిరంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు,కౌన్సిలర్ కారింకి నాగేశ్వరరావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ భూపతిరాజు రవివర్మ, జుజ్జవరపు సూర్య భాస్కరరావు, నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టం ఊరికే పోదు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ చౌదరి, కంఠమణి రామకృష్ణల ఆధ్వర్యంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమఅరెస్ట్ కు నిరసన గా గురువారం కొవ్వూరులో రిలే నిరాహారదీక్ష చేశారు. కొవ్వూరు నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణారావు, చౌదరి, టౌన్ ప్రెసిడెంట్ దాయన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో పంచకర్మ చికిత్స

విశాలాంధ్ర - నిడదవోలు : కేరళ,తమిళనాడు వంటి సుదూరప్రాంతాలకు వెళ్ళనక్కర్లేకుండానే స్థానిక ప్రజలకు పంచకర్మ చికిత్స అందు బాటులోకి వచ్చిందని రోటరీక్లబ్ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు తెలిపారు.రోటరీక్లబ్ నిడదవోలు ఆధ్వర్యంలో గాంధీనగర్ ఆయుర్వేద ఆసుపత్రిలో పంచకర్మ చికిత్స శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ పంచకర్మ వైద్యవిధానం నిడదవోలులో నిర్వహించడానికి కృషి చేసిన నిడదవోలు రోటరీక్లబ్ సేవలు ప్రశంసనీయమని,చికిత్స అందిస్తున్న కొవ్వూరు ఆయుష్ శాఖ ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ కొల్లిపర శ్రీవిద్యను అభినందించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు మాట్లాడుతూ సనాతన ఆయుర్వేద వైద్య విధానంలో పంచకర్మ వైద్యం ప్రాముఖ్యతను సంతరించుకున్నదని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి గుంటిపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ళరాంబాబు, మెడికల్ సర్వీస్ డైరెక్టర్ చిక్కాల రాజా, గొన్నబత్తుల రామారావు, ముంగడి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిఆర్డిఏ, వైఎస్ఆర్ కెపి ప్రాజెక్ట్‌లో లక్ష్యాలు సాధించాలి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) వైఎస్ఆర్‌కేపి ప్రాజెక్ట్ లో జరుగుతున్న అన్ని అంశాలలో సమీక్ష చేసి ఎక్కడైతే వెనుకబడివున్న మండలాల వారి పనితీరును మెరుగుపరచుకొని లక్ష్యాలను త్వరిత గతిన పూర్తి చేయాలని డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. స్థానిక వట్లూరులోని టిటిడిసిలో గురువారం డిఆర్‌డిఏ, వైఎస్ఆర్‌కేపి సిబ్బంది అయిన పియంలు, డిపియంలు,ఎపియంలు,సిసిలు తదితరులతో డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో పేదలందరికి ఇళ్లకు సంబంధించి బిబిఎల్ నుంచి బిఎల్ వరకు ఈ నెలలో 5వేల మంది లబ్దిదారులతో ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతాంశముగా తీసుకుని త్వరితగతిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పాల్గొన్న సెర్ప్ ఉద్యోగులు తమకు ప్రభుత్వం వారు ప్రకటించిన 23 శాతం జీతాలు పెంపుదల చేసినందుకు అన్ని యూనియన్ల వారు ముఖ్యమంత్రి జగన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సామాజిక దార్శనికుడు గురజాడ

విశాలాంధ్ర - గణపవరం: సామాజిక దార్శనికుడు, సాహిత్య ప్రేమికుడు గురజాడ వెంకట అప్పారావు అని ఆయన కన్యాశుల్కం నాటకాన్ని అభివర్ణించి చిత్రీకరించాడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమార్ అన్నారు. గురువారం గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ, సోషల్ వర్క్ శాఖ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పుత్తడి బొమ్మ పూర్ణమ్మ వృత్తాంతాన్ని గురజాడ వారి చెక్కిన శిల్ప సౌందర్య అద్భుతంగా వివరించారు. గురజాడ జయంతిని పురస్కరించుకుని సాహిత్య పై కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి మధురాజు, డాక్టర్ జి వెంకటరమణ, డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ జి వెంకట్రావు, డాక్టర్ కె స్వరూప రాణి, డాక్టర్ సిహెచ్ చైతన్య, గణేష్ కుమార్, గిరిబాబు, విద్యార్థినీ ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పోలవరంలో తెలుగుదేశం నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర- చాట్రాయి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలుగు తమ్ముళ్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. మహిళలు రామాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.గురువారం చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్ర హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి రామాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో టిఎన్టియుసి జాతీయ ఉపాధ్యక్షులు చాగంటి నరసింహారావు, సీనియర్ నాయకులు మరిడి చిన్నప్పారావు, తెలుగు రైతు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి చాగంటి బుచ్చిబాబు, ఎర్ర చిన్నయ్య, శ్రీనివాసరావు, ప్రసాద్, పర్వతనేని నాగేశ్వరరావు, పర్వతనేని సీతారామయ్య, తెదేపా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కెఆర్ విద్యార్థికి రూ.16.3 లక్షల వార్షిక వేతనం

విశాలాంధ్ర -భీమవరం: ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి బంక ధార్మిక్ ఏడాదికి రూ. 16.3 లక్షల వేతనంతో మల్టీ నేషనల్ కంపెనీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు తెలిపారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ ధార్మికను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16.3 లక్షల వేతనంతో పాటు జనవరి నుండి నాలుగు నెలల పాటు నెలకు 25వేల రూపాయలు ఇంటర్న్‌షిప్ విద్యార్థికి అందించటం అభినందనీయమన్నారు. ఇటీవల కాలంలో సాఫ్ట్వేర్ కంపెనీలు ప్రతిభ ఉన్న విద్యార్థులకు క్యాంపస్ సెలక్షన్స్ తో పాటు ఇంటెన్షిప్ కూడా అందించడం వలన విద్యార్థుల్లో మరింత ఉత్సాహం ఆశక్తి కలుగుతుందని ఆయన చెప్పారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ కె.ఆర్.సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే చాలా కంపెనీలు తమ కళాశాలకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయని వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు, సి ఎస్ ఈ విభాగం హేడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్, ఏఐఎంఎల్ హెడ్ డాక్టర్ జి.ఎన్.వి.జి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహిళ, వీర మహిళలు రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర -భీమవరం: చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా భీమవరంలో తెలుగు మహిళ ఆధ్వర్యంలో గురువారం రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ శీరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబుకు వస్తున్న ఆదరణనుచూసి తట్టుకోలేని జగన్ చంద్రబాబు ముఖ్యమంత్రి కాకూడదని కుట్రలతో కేసులుపెట్టి జైలుకు పంపడం ప్రజలందరూ గ్రహించారని త్వరలోనే జగన్ కు ప్రజలు గుణపాఠం చెపుతారన్నారు. వీరవాసరం జనసేన ఎంపీటీసీ గొల్లపల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమఅరెస్టుపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు తెలిపి రానున్న ఎన్నికలలో కలిసి పనిచేస్తామని తెలియజేయడం శుభ సూచకమన్నారు. కార్యక్రమంలో వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నదీమబేగం, ఎండి.షబీనా, బి.పద్మ, గంధం రాధా, వీరమహిళలు గుల్లపల్లి విజయలక్ష్మి, వి.వెంకటలక్ష్మి, ఇందుకూరి విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, రాష్ట్ర కార్యదర్శి వేంద్ర శ్రీనివాస్, కృష్ణ బలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు సంఘీభావం తెలిపారు.

క్రీడలలో ప్రావీణ్యత సాధించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కొయ్యలగూడెం సాయి రాకేష్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎస్ ఆర్ ఆర్ వి బి నరసింహ రాజు పేర్కొన్నారు.ఏలూరు జిల్లా పెదవేగి జూనియర్ కళాశాలలో జిల్లాస్థాయి బేస్బాల్,సాఫ్ట్ బాల్,పోటీలు నిర్వహించగా అండర్ 14 పోటీలలో బాలికల విభాగంలో ఏ. భవిత, కే. రోహిత్ సత్య విద్యాబాల,అండర్ 17 బాలికల, బాలుర విభాగంలో కె సిరి చందన, పి మోక్షిత ,దివ్య పావని పవన్ కిషోర్, సాయి గోపీచంద్ ఎంపిక అవడంతొ విద్యా సంస్థల వారు వారిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థలు చైర్పర్సన్ ఎస్ఆర్ఆర్ పి సుభద్ర దేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు కూడా ఆడడం వలన మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఈ టి సుధీర్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం పరిధిలోని కుంచనపల్లి, ఎల్.అగ్రహారం, సుబ్బారావుపేట, పెంటపాడు మండలం రావిపాడు పోలింగ్ కేంద్రాలను గురువారం జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేసి స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన సదుపాయాల గురించి వివరించారు. ఈ సంద ర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదు పాయాలు ఉండేలా సంబంధిత ఎన్నికల అధి కారులకు ఆదేశాలి చ్చారు. పోలింగ్ కేంద్రాలను పగడ్బందీగా తీర్చి దిద్దాలని సూచించారు. వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు సులువుగా ఓటు హక్కును వినియోగించుకొ నేలా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో గదులు, గాలి వెలుతురు, తలుపులు, కిటికీలు పగడ్బందీగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు మార్పులు చేర్పులు వంటివి ఏమైనా ఉన్నట్లయితే వెంటనే ప్రతిపాదనలు పంపించా లన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఏ.దుర్గేష్, తహసీల్దార్ దుర్గా కిషోర్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

విశాలాంధ్ర - వేలేరుపాడు : అన్ని శాఖలు సమన్వయంతో మండలంలోని సమస్యలను పరిష్కారం చేయాలని ఎంపీపీ వాళ్ళ లక్ష్మీదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలవరం ముంపును శాఖగా చూపిస్తూ మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలు అపవద్దన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నంతకాలం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా మండలంలో జ్వర పీడితులు ఎక్కువయ్యారని వెంటనే తగు చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని గ్రామాలలో దోమలు అధికంగా ఉండటం వలన మరింత రోగాల బారిన పడుతున్నారని అన్నారు. వివిధ శాఖల్లోని మండల స్థాయి అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరుకాకుండా ఆయా శాఖలోని కిందిస్థాయి ఉద్యోగులు పంపించడం సరైన విధానం కాదని ముఖ్యమైన సమావేశాలకు బాధ్యతగా మండల స్థాయి అధికారులు రావాలన్నారు. అనంతరం పలు శాఖల అధికారులు మాట్లాడుతూ వారు చేసే కార్యక్రమాలు చేయబోయే వాటి గురించి వివరించారు. ఈనెల 30 నుండి అక్టోబర్ 19 వరకు జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తామని ప్రతి గ్రామంలో ముందుగానే సర్వే చేపట్టి వారికున్న రోగాలకు సంబంధించిన సమాచారం సేకరిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి టోకెన్ ఇస్తామన్నారు. ఆరోగ్య సురక్షలో అవసరమైన ప్రత్యేక డాక్టర్లు వస్తారని తెలిపారు. ముంపులో లేని రామవరం, మేడేపల్లి పంచాయతీలలో గతంలో 107 ఇల్లు మంజూరు కాగా 39 ఇల్లు నిర్మాణం కాలేదన్నారు. జెడ్పీటీసీ గుజ్జ రామలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో సిబ్బందిని పెంచడంతో పాటు హాస్పటల్ గ్రేడ్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీలు కేశగాని వెంకటేశ్వరమ్మ, మేడవరపు నాగశ్రీ, ఎంపీటీసీలు సర్పంచులు, తహసిల్దార్ జీ .ఎలీషా, ఎంపీడీవో సూర్యనారాయణ మూర్తి, ఎంఈఓ శ్రీనివాసరావు, పంచాయతీరాజ్, సెక్రటరీలు, సచివాలయం, వెటర్నరీ తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

భవాని ప్రతిభకు వరించిన పురస్కారాలు

విశాలాంధ్ర-మండవల్లి: మండలంలోని చిన్నఅగ్రహారానికి చెందిన ఉపాధ్యాయురాలు కె.భవానికి సౌత్ఇండియా ఐకానిక్ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పురస్కారం లభించింది. భవాని కైకలూరు జాగృతి పాఠశాలలో హింది పండిట్‌గా పనిచేస్తున్నారు. గుంటూరు నెక్స్‌జన్ ఇంటర్నేషనల్ పాఠశాలలలో నిర్వహించిన వేడుకల్లో గుంటూరు జిల్లా కలెక్టరు ,డిఎస్పీ చేతుల మీదుగా అవార్డును భవాని అందుకున్నారు. భవానికి పురస్కారాలు రావటం పట్ల పలువురు అభినందించారు.

పిహెచ్‌సిని సందర్శించిన సర్పంచ్

విశాలాంధ్ర-మండవల్లి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మండవల్లి గ్రామ సర్పంచ్ మెండా ఝాన్సీ గురువారం సందర్శించారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఓపికి వచ్చే రోగులతో మాట్లాడారు. ప్రసూతి కాన్పుల గూర్చి సిబ్బందితో వాకబు చేశారు.పర్యటనలో వైసిపి నాయకులు మెండా సురేష్ పాల్గొన్నారు.

మహోన్నతుడు గురజాడ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బాల్య వివాహాలు, సన్యాశుల్కం, వంటి సాంఘిక దురాచారాలను ఎదిరించి సమకాలిన పరిస్థితులలో ఆయన రచనలతో చూపించిన మహోన్నత వ్యక్తి గురజాడ అప్పారావు అని కొయ్యలగూడెం శాఖ గ్రంథ పాలకు రాలు యు. రాముడు పేర్కొన్నారు. దేశమంటే మట్టి కాదొయ్ దేశమంటే మనుషులే అని ప్రజలలో దేశభక్తిని రగిలించిన మహనీయుడని ఈయన 1862 సెప్టెంబర్ 21వ తేదీన జన్మించారని ఆమె తెలిపారు. గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా శాఖ గ్రంధాలయంలో ఆయన జయంతి వేడుకను గ్రంథ పాలకురాలు రాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు,గ్రంధాలయ,సిబ్బంది పాల్గొన్నారు.

జీపీఎస్‌పేరుతో మోసం

విశాలాంధ్ర-వీరవాసరం: సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు జిపిఎస్ పేరుతో మోసం చేయడం చరిత్ర కూడా క్షమించదని, జిపిఎస్ పేరుతో మోసం చేస్తే ఓట్ ఫర్ ఓపిఎస్ తో తిప్పి కొడతామని ఉద్యోగులు హెచ్చరించారు. సీపీఎస్ కోరుతూ గురువారం స్థానిక తూర్పు చెరువు సెంటర్ లో ఉద్యోగులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సెప్టెంబర్ 21 నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశంలో జిపిఎస్ విధావనం బలవంతంగా అమలు చేయాలని చూస్తున్న ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామన్నారు. సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ఇస్తానని చెప్పి మాట ఇచ్చి మడమ తిప్పిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. కార్యక్రమంలో ఏపీ సిపిఎస్ ఈఏ రాష్ట్ర కౌన్సిలర్ కరక సత్యనారాయణ, ఎస్టీయూ అధ్యక్షుడు శ్రీనివాసు, యూటీఫ్ అధ్యక్షుడు జి.వెంకట రమణ, వెంకటేశ్వర స్వామి, దుర్గారావు, రాజమని, అర్చన తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవ

విశాలాంధ్ర-ఏలూరు: స్వచ్చతా హి సేవ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఏలూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఇండియన్ స్వచ్చత లీగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు స్వచ్ఛత పై అవగాహన కల్పిస్తూ శనివారపు పేట 7వ రోడ్‌లో క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకట కృష్ణ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డా. మాలతి, డిఈ, ఎఈ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ పర్యావరణ కార్యదర్శులు, యువతీ,యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సురక్ష ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్రహం లింకన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్ల హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాని మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

దీక్షకు మద్దతు

విశాలాంధ్ర-బిక్కవోలు: బిక్కవోలు మండలం తొస్సిపూడి గ్రామంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలుగుదేశం పార్టీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు అనపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు బిక్కవోలు మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తేతలు వెంకటరెడ్డి, పందలపాక గ్రామ శాఖ అధ్యక్షులు సిమ్మా మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నిరహార దీక్ష

విశాలాంధ్ర - తాళ్లపూడి : టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కొవ్వూరు లో ద్వి సభ్య కమిటీ ఆధ్వర్యం లో గురువారం టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలలో తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షులు నామన పరమేశ్వరరావు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఈ రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ నియోజక వర్గ అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్, తాళ్లపూడి మండల నాయకుడు కోటారు వెంకట్రావ్, తిగిరిపల్లి గోపి, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దీక్షలకు జనసేన సంఘీభావం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ముమ్మిడివరం టిడిపి కార్యాలయం వద్ద ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) ఆధ్వర్యంలో గత 8 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి పితాని బాలకృష్ణ, నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబికా అమ్మవారి ఆలయ హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర - ఆలమూరు : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకత సంతరించుకున్న ఆలమూరు మండలంలోని చింతలూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో హుండీలను బుధవారం లెక్కించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయ గ్రేడ్-1 కార్యనిర్వహణ అధికారి పిటివి వి సత్యనారాయణ పర్యవేక్షణలో చింతలూరు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, గ్రామ పెద్దలు సమక్షంలో దేవస్థానంలోని 9 హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించారు. 119 రోజులకు గాను రూ.2,52,112ల ఆదాయం వచ్చిందని, మధ్యాహ్నం నిర్వహించిన పూజా సామాగ్రి దుకాణం దారులు హక్కు బహిరంగ వేలంపాటను నిర్వహించగా రూ.3,90,000 వేలకు పాటదారులు దక్కించుకున్నారని, గత సంవత్సరంలో రూ.2,99,000 వేలకు పాటదారులు దక్కించుకోగా నేడు నిర్వహించిన పాటలో ఆలయానికి 91 వేల రూపాయల ఆదాయం అదనంగా వచ్చిందని ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నూకపెయ్య సూరిబాబు, గ్రామ సర్పంచ్ మార్గాన్ని కరుణా యేసు, వైఎస్ఆర్సిపి నాయకులు నామాల శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, అటేండర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

అవినీతిని సహించని నాయకుడు చంద్రబాబు

విశాలాంధ్ర - గోపాలపురం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూతెలుగు మహిళలు పాదయాత్ర నిర్వహించారు. గురువారం మండలం లోని వాదాలకొండ గ్రామానికి చెందిన తెలుగు మహిళలు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మచ్చలేని చంద్రుడిగా చంద్రబాబు నాయుడు కోర్టు నుంచి విడుదల కావాలని కోరుతూ మండలంలోని చిట్యాల గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి కాలినడకన వెళ్లి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుగ్గిరాల సాయి సునీత,దోనెల్లి పద్మ,మహిళలు పాల్గొన్నారు.

అన్ని కులాలకు వారధిగా జనసేన

విశాలాంధ్ర - కాకినాడ : వైసీపీ వారు తమ అధినేత పవన్ కళ్యాణ్ టీడీపీతో పొత్తు ప్రకటన చేసినప్పటినుండి నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారని జనసేన పార్టీ కాకినాడ రూరల్ నాయకుడు చిక్కాల దొరబాబు అన్నారు. గురువారం ఎల్చినగర్లో దొరబాబు స్వగృహంలో ఆయన జనసైనికులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ తమ నాయకుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల వారికి మంచి చేయాలని యువతకు మార్గదర్శిగా నిలవాలనే ఉద్దేశంతో జనసేనను స్థాపించారన్నారు. జనసేన ఒక కుల పార్టీ కాదని అదే అన్ని కులాల వారికి వారధిగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో దేగల సతీష్, చిక్కాల సుబ్బారావు, ఆనంద్, చక్కపల్లి చంటి, జానపాముల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతలలో ఒకరిగా యువ కళాకారిణి శృతి మనోజ్ఞ వేమూరి

విశాలాంధ్ర-కాకినాడ: టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీ కే ఎం) ప్రతిష్టాత్మకమైన 16వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేతలలో ఒకరిగా విశాఖపట్నం కు చెందిన యువ కళాకారిణి కుమారి శృతి మనోజ్ఞ వేమూరిని సత్కరించింది. 90 దేశాలు, ప్రాంతాల నుండి 780,000 మంది పాల్గొన్న ఈ పోటీలో "టొయోటా టైమ్ ట్రాన్సిటర్" పేరుతో శృతి గీచిన చిత్రం ప్రత్యేకంగా నిలిచింది. ఆమె సాధించిన అసాధారణ విజయానికి గుర్తింపుగా 12-15 సంవత్సరాల వయస్సు విభాగంలో 3000 యూ ఎస్ డీ ప్రైజ్ మనీని గెలుచుకుంది. ఆమె విశాఖపట్నంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థిని. 16వ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ కోసం అధికారిక అవార్డు ప్రదానోత్సవం బెంగళూరు సమీపంలోని బిడాడిలోని టీ కే ఎం ప్లాంట్‌లో జరిగింది. టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ ను జపాన్‌లో టొయోటా మోటార్ కార్పొరేషన్ నిర్వహించిందని, ఇది 15 సంవత్సరాల వయస్సులోపు పిల్లలను వారి డ్రీమ్ కార్లను గీయడం ద్వారా వారి ఊహ మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి ప్రోత్సహించే అంతర్జాతీయ కార్యక్రమం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్ అండ్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు.

ఘనంగా గురజాడ జయంతి

విశాలాంధ్ర - కొత్తపేట : స్థానిక విద్యా బాల మందిర్ హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక కొత్తపేట శాఖ అధ్యరంలో గురజాడ వెంకట అప్పారావు 161 జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురజాడ చిత్రపటానికి కరస్పాండెంట్ ఆర్.అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు గురజాడ రచించిన గేయాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి కెవి రమణ మాట్లాడుతూ గురజాడ రచించిన దిద్దుబాటు, కన్యాశుల్కం నాటకం గురించి వివరించారు. జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు వై.సత్తిరాజు మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు జయంతి నేటికీ ఎందుకు జరుపుకుంటున్నారు అని మూడు ప్రశ్నలు సంధించారు. ఒకటి దేశభక్తి గేయాలు వ్రాసినందుకా, రెండు సంఘంలో దురాచారాలు ఖండిస్తూ కన్యాశుల్కం వంటి రచనలు చేసినందుకా, అందరికి అర్థమయ్యే ఆధునిక భాషా అద్యుడైనందుకా అని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సేవతో చైతన్యం

విశాలాంధ్ర - నిడదవోలు : సేవా కార్యక్రమాల ద్వారా యువతలో చైతన్యాన్ని, సామాజిక స్పృహను పెంపొందించవచ్చునని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వై. రాము అన్నారు.డివైఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక కార్యాలయంలో గారపాటి ప్రసన్న కృష్ణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నేటి యువతలో సామాజ స్పృహ తగ్గిపోతుందని ఆవేదన వ్యక్త పరిచారు. అందరికీ చదువుకునే అవకాశాలతో పాటు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువతను నిర్వీర్యంచేసే గంజాయి, డ్రగ్స్ ని అరికట్టాలన్నారు. యువతకు ఉపాది కల్పించేలాయువతను ప్రోత్సహించేలా వ్యక్తిగత లోన్లు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు డివైఎఫ్ఐ నూతన కమిటీ ని ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కే. నరసింహ, ఆర్. అజయ్, ఎండి. అబ్దుల్లా, ఎ. ఫణి కుమార్,ఎస్కే షాను, ర్యాలీ ఆనంద్, విక్రమ్ జైన్, ఎం వికిత్, కే రవితేజ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి కృషి

విశాలాంధ్ర - కిర్లంపూడి : జగపతినగరం స్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పెద్దాపురం ఆర్డీఓ, జె సీతారామారావు అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడి తోట గోపాలకృష్ణ ఫంక్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు పంచాయతీ పరిధిలో ప్రధానంగా నెలకొన్న ఎనిమిది సమస్యలపై జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబులకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం పై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం పెద్దాపురం ఆర్డీఓ, జె సీతారామరావు జగపతినగరం పంచాయతీ పరిధిలోని చిల్లంగి జగనన్న లే అవుట్‌ను, అసంపూర్తిగా ఉన్న జగపతినగరం స్మశాన వాటిక రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జే సీతారామారావు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, చిల్లంగి జగనన్న లే అవుట్‌ను, జగపతినగరం స్మశాన వాటిక రోడ్డును పరిశీలించడం జరిగిందన్నారు. సమస్యను జిల్లా కలెక్టర్ తీసుకెళ్లి స్మశాన వాటిక రోడ్డు నిర్మాణానికి శాశ్వత పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆర్డీవో, జె సీతారామరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఫిర్యాదు పై జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు స్పందించి సమస్యల పరిశీల పరిశీలనకు పెద్దాపురం ఆర్డీవోని పంపించినందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ కెవి మాధవరావు, డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వైస్ ఎంపీపీ బొడ్డేటి గణపతి, స్థానిక పెద్దలు దాడి రాఘవ, మారిశెట్టి రమణ, బొడ్డేటి సీతారాం, యల్లపు నానాజీ, మళ్ల నాగు, బొడ్డు చిన్న, దాడి త్రిమూర్తులు, శరకణం పెద్ద కాపు, 18వ వార్డు మెంబర్ శరకణం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు

విశాలాంధ్ర - అమలాపురం : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టని నిరసిస్తూ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం లోని మెట్ల స్వగృహం వద్ద 9వ రోజు రిలే నిరాహార దీక్షలు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సి సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరావు అధ్యక్షతన జరిగింది. పార్టీ అబ్జర్వర్ పెచ్చేట్టి బాబు, రాష్ట్ర టిడిపి నాయకులు మెట్ల రమణబాబు, పెచ్చేట్టి చంద్రమౌళి పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

విశాలాంధ్ర - రావులపాలెం : దివంగత శాసనసభ్యులు డాక్టర్ చిర్ల సోమసుందర రెడ్డి కృషి ఫలితంగా ఏర్పడిన రావులపాలెం మార్కెట్ యార్డ్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెయ్యడం చాలా ఆనందంగా ఉందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు బుధవారం జరిగిన కొత్తపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ మొదటి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ డా చిర్ల సోమసుందరరెడ్డి చేసిన విశేష కృషి ఫలితంగా 6.62 ఎకరాల స్థలం సేకరించి మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేశారని, ఇది ఆసియాలోనే అతి పెద్ద అరటి మార్కెట్ యార్డుగా కీర్తి గడిచింది అని అన్నారు. ఈ మార్కెట్ యార్డుకు ప్రతీరోజూ 500 నుండి 600 వరకు అరటిరైతులు 12000 నుండి 18000 అరటి గెలలు నిత్యం తీసుకొచ్చి అమ్ముతారని అన్నారు. ఇక్కడి నుండి దేశంలోని ఇతర రాష్ట్రాలు, థాయిలాండ్ లాంటి విదేశాలకు కూడా అరటి ఎగుమతి చేయడం జరుగుతుంది అని తెలియచేశారు. కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవిర్భవించిన నాటి నుండి ఇప్పటి వరకు అనేక సామాజికవర్గాల వారు చైర్మన్‌గా పనిచేశారని, ఇప్పుడు మొట్టమొదటిసారి ఒక బీసీ మహిళను చైర్మన్‌గా నియమించుకోవడం జరిగింది అని అన్నారు. మార్కెట్ యార్డులో గతంలో శాసనసభ్యునిగా పనిచేసినప్పుడు 79 లక్షల రూపాయలతో కెనాఫీ షెల్టర్, 30 లక్షల రూపాయలతో 1000 మెట్రిక్ టన్నుల గోదామును నిర్మాణం చేయడం జరిగింది అని తెలియచేసి, నూతనంగా చేపట్టనున్న పనులు 1.20 కోట్ల రూపాయలతో మరొక కెనాఫీ షెల్టర్ నిర్మాణ పనులు, 70 లక్షల రూపాయలతో డ్రైనేజి సిస్టం మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులు, 60 లక్షల రూపాయలతో 20 నూతన షాపుల నిర్మాణం పనులు, 5 లక్షల రూపాయలతో ఆఫీసు భవనం మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఇవి కాక 8 లక్షల రూపాయలతో చెత్తను సేకరించడానికి ట్రాక్టర్, 10 లక్షల రూపాయలతో వర్మీ కంపోస్టు యూనిట్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది అని తెలియచేశారు.